సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 26 । మార్చి । 2023



ఎగిరిపోతే ఎంత బాగుంటుందో

జీ20 సదస్సు నేపథ్యంలో సాగరతీరంలో పారాగ్లైడింగ్ ఏర్పాటు చేశారు. సందర్శకులు గాల్లో ఎగురుతూ ప్రకృతి అందాలు వీక్షించారు. 8లో



జగన్‌కు రుణపడి ఉంటాం

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం జగన్‌కు రుణపడి ఉంటామని క్రైస్తవులు పేర్కొన్నారు. 8లో



సీసీఎల్ విజేత తెలుగు వారియర్స్

సీసీఎల్ ఫైనల్స్‌లో తెలుగు వారియర్స్ జట్టు అదరగొట్టింది. భోజ్‌పురి దబాంగ్ విసిరిన 58 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. 8లో



న్యూస్‌రీల్

కౌన్సిల్ హాల్లో మేయర్ల ఫొటోలు



డాబాగార్డెన్స్: జీవీఎంసీ కౌన్సిల్ హాల్లో గత మేయర్ల ఫొటోలు ఏర్పాటు చేయడం అందర్నీ ఆకర్షించింది. ఎన్ఎస్ఎన్ రెడ్డి(బీజేపీ, 1981 సెప్టెంబర్ 9 నుంచి 1986 ఆగస్టు 20), డీవీ సుబ్బారావు(టీడీపీ, 1987 ఏప్రిల్ 2 నుంచి 1992 మార్చి 30), సబ్బం హరి (కాంగ్రెస్, 1995 మార్చి 30 నుంచి 2000 ఫిబ్రవరి 11), రాజాన రమణి(కాంగ్రెస్, 2000 మార్చి 30 నుంచి 2005 మార్చి 23), పులుసు జనార్దనరావు(కాంగ్రెస్, 2007 ఫిబ్రవరి 26 నుంచి 2012 ఫిబ్రవరి 25), గొలగాని హరి వెంకటకుమారి (వైఎస్సార్ సీపీ, 2021 మార్చి 18 నుంచి) ఫొటోలను ఏర్పాటు చేశారు. మధ్యలో కొన్నేళ్లు స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగింది.


నేడు, రేపు పార్కుల్లోకి అనుమతి లేదు

తాటిచెట్లపాలెం: కైలాసగిరి, తెలుగు మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్క్, తొట్లకొండ పార్కుల్లో ఈనెల 26, 27 తేదీల్లో సందర్శకులకు అనుమతి లేదని వీఎంఆర్‌డీఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. జీ-20 సదస్సు సందర్భంగా సందర్శకులను అనుమతించడం లేదని పేర్కొన్నారు.

మ్యూజిక్ స్టూడియో ప్రారంభించనున్న తమన్

ఏయూ క్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఆదివారం మధ్యాహ్నం ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్ తమన్ రానున్నారు. ఏయూలో సెయింట్ లూక్స్ సంస్థతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆడియో ఇంజినీరింగ్ మ్యూజిక్ స్టూడియోను తమన్ ప్రారంభించనున్నారు. ఏయూ సహకారంతో ఆడియో ఇంజినీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ స్టూడియోను సెయింట్ లూక్స్ సంస్థ ఏర్పాటు చేసింది. తొలి దశలో ఇప్పటికే దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో విద్యార్థులకు ఉపయుక్తంగా ప్రాక్టికల్ ట్రైనింగ్ స్టూడియో, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను నిర్మించారు. వీటిని ఆదివారం తమన్ ప్రారంభించనున్నారు. దాదాపు రూ.15 కోట్లతో మూడు దశల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నామని సెయింట్ లూక్స్ సంస్థల చైర్మన్ ప్రీతం లూక్ తెలిపారు. రెండో దశలో డాల్బీ అటామస్ స్టూడియోను నిర్మిస్తున్నామన్నారు.

వేసవి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఈవో చంద్రకళ

విశాఖ విద్య: స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించే సంబరాల పోస్టర్లను డీఈవో చంద్రకళ ఆవిష్కరించారు. డీఈవో కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల ఉపయోగార్థం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.సుశీల కార్యక్రమం వివరాలను తెలియజేశారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

మహా బడ్జెట్ రూ.4,063.49 కోట్లు

- అంచనాల బడ్జెట్ ఆమోదం
- జనరంజక బడ్జెట్: వైఎస్సార్‌సీపీ
- అంకెల గారడీ: ప్రతిపక్షాలు



ప్రసంగిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

డాబాగార్డెన్స్: మహా విశాఖ నగర పాలక సంస్థ 2023-24 ఏడాదికి రూ.4,063.49 కోట్లతో బడ్జెట్ అంచనా వేసింది. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్ల వాదోపవాదాల అనంతరం బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్టు కోరం ప్రకటించింది. ఈ సమావేశం గత నెల 15న నిర్వహించాల్సి ఉన్నా ఎలక్షన్ కోడ్ కారణంగా శనివారం నిర్వహించారు.

పన్నుల రూపంలో వచ్చే ఆదాయం

2022-23 ఏడాదికి ఆశించిన జమ కన్నా 2023-24 ఏడాదికి ఆశించిన జమల్లో రూ.24,526.50 లక్షలు పెరుగుదల ఏర్పడింది. జీవీఎంసీ వసూలు చేస్తున్న ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్ను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు చార్జీలు, స్టీల్‌ప్లాంట్, పోర్టు తదితర పారిశ్రామిక సంస్థలు చెల్లించాల్సిన పన్నులు, సర్వీస్ చార్జీలు, ప్రకటన చార్జీలు, సెల్ టవర్స్ చార్జీలు, జంతువులపై పన్నులు ఈ పద్దు కింద బడ్జెట్లో చూపారు. 2023-24 ఏడాదికి బడ్జెట్ అంచనాల్లో రూ.58,103.50 లక్షలు, 2022-23 ఏడాదికి సంబంధించిన అంచనాల్లో రూ.56,527.50 లక్షలు పన్నులు రూపేణా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.

పన్నులు కాని ఇతర ఆదాయాలు

నీటి సరఫరా చార్జీలు, పట్టణ ప్రణాళికా విభాగం వసూళ్లు, దుకాణాల అద్దెలు, కల్యాణ మండపాల అద్దెలు, లీజులు, బల్క్, సెమీబల్క్, ఇతర నీటి సరఫరా చార్జీలు, వ్యాపార సంస్థల లైసెన్స్ ఫీజులు వంటివి ఆదాయాలుగా బడ్జెట్‌లో పొందుపరిచారు. 2023-24 ఏడాదికి రూ.92,090 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన అంచనాల్లో రూ.84,906 లక్షల ఆదాయాన్ని ఈ పద్దుల కింద రావొచ్చని అంచనా వేశారు.

ప్రభుత్వం నుంచి వచ్చే ఆదాయం

స్టాంప్ డ్యూటీపై సర్‌చార్జ్, వృత్తిపన్ను, తలసరి గ్రాంటు, మోటారు వాహనాల పన్ను, ఆస్తిపన్ను రాయితీ, నష్టపరిహారాలు, మెజిస్ట్రీరియల్ జరిమానాలు వంటివి ప్రభుత్వం నుంచి వచ్చే ఆదాయంగా బడ్జెట్‌లో చూపారు. ఆయా పద్దుల కింద 2023-24 ఏడాదికి రూ.22,610 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.21,610 లక్షలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.

ప్రభుత్వ గ్రాంట్లు

పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి 2023-24 బడ్జెట్ అంచనాల్లో రూ.650 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.500 లక్షలు వచ్చే అవకాశం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 15వ ఆర్థిక సంఘం కోసం 2023-24 ఏడాదికి బడ్జెట్ అంచనాల్లో రూ.27,600 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.16,700 లక్షలు రావొచ్చని అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమృత్ కోసం 2023-24 ఏడాదికి రూ.15 వేల లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.2,400 లక్షలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి ఇతర నిధులతో ప్రాజెక్టుల కోసం 2023-24 ఏడాదికి అంచనాలలో రూ.19,120 లక్షలు, 2022-23కి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.11,975 లక్షలు వచ్చే అవకాశం ఉంది.

2023-24 ఏడాదికి ఖర్చుల అంచనా

మంచినీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్లు, ఫ్లై ఓవర్లు, కాలువలు, భూగర్భ డ్రైనేజీ, పార్కులు, భవనాలు, కల్యాణ మండపాలు, స్టేడియంల నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, అన్ని వార్డుల్లో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనల అమలుకు వివిధ పద్దుల కింద బడ్జెట్ కేటాయించారు. 2023-24 అంచనాలలో అన్ని పద్దుల కింద రూ.4,06,349 లక్షల ఖర్చు అంచనా వేయగా, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.3,57,736 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేశారు. గతంలో చేపట్టి పూర్తికాని పనులకు, ప్రస్తుత సంవత్సరంలో మంజూరైన పనులకు, జరుగుతున్న పనులకు సవరించిన అంచనాల్లోనూ, బడ్జెట్ అంచనాల్లోనూ కేటాయింపులు చేశారు. జీతభత్యాలు, అగంతుక ఖర్చులు, వాహనాల నిర్వహణ, రుణాల తీర్చుట, చట్ట ప్రకారం చెల్లించాల్సిన చెల్లింపులకు కేటాయింపులు చేశారు.



బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు

విభాగం	రానున్న ఆదాయం	ఖర్చు (లక్షల్లో)
సాధారణ పద్దు	రూ.91,458	రూ.17,515
ఇంజినీరింగ్	రూ.38,466	రూ.93,761
ప్రాజెక్టులు	రూ.19,350	రూ.39,970
ప్లానింగ్	రూ.31,540	రూ.5,242
యూసీడీ	రూ.52,000	రూ.53,735
విద్య	రూ.15	రూ.1,907
పార్కులు, లీజులు, సిమెటరీస్	రూ.2,000	రూ.11,436
ప్రజారోగ్యం	రూ.11,811.50	రూ.42,588
మంచినీటి సరఫరా	రూ.43,160	రూ.25,985
జేఎన్ఎన్‌యూఆర్ఎం	రూ.10	రూ.5,575
అమృత్	రూ.15,000	రూ.16,400
ఇతర నిధులతో ప్రాజెక్టులు	రూ.19,120	రూ.19,120
ఆర్థిక సంఘం నిధులు	రూ.27,600	రూ.28,150
డిపాజిట్లు, అడ్వాన్సులు	రూ.30,732	రూ.29,270
రాజీవ్ ఆవాస్ యోజన		రూ.500
లైటింగ్		రూ.15,195

ఇంజినీరింగ్.. పబ్లిక్ వర్క్స్

రోడ్ల నిర్వహణ, గుంతలు పూడ్చేందుకు 2023-24 ఏడాదికి బడ్జెట్ అంచనాల్లో రూ.7,800 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో కూడా అదే మొత్తాన్ని కేటాయించారు. మురుగునీటి కాలువల నిర్మాణానికి, నిర్వహణకు 2023-24 ఏడాదికి బడ్జెట్ అంచనాల్లో రూ.8,300 లక్షలు, 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.8,500 లక్షలు కేటాయించారు. సామాజిక భవనాల నిర్మాణం, నిర్వహణకు 2023-24 ఏడాదికి రూ.3,200 లక్షలు కేటాయించారు. అర్బన్ క్లీనిక్స్ నిర్మాణం, నిర్వహణకు రూ.3,700 లక్షలు, సవరించిన బడ్జెట్‌లో రూ.5,100 లక్షలు కేటాయించారు. నగరంలో నీటి కాలువల నిర్మాణం, నిర్వహణకు రూ.8,800 లక్షలు, సవరించిన బడ్జెట్‌లో రూ.8,200 లక్షలు కేటాయించారు. నగరంలో కొత్త సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.10 వేల లక్షలు, తారు రోడ్ల నిర్మాణానికి రూ.7,300 లక్షలు, ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.5వేల లక్షలు కేటాయించారు.

ఆధునిక విద్యుద్దీకరణ

నగరంలో ప్రధాన, సాధారణ రహదారుల్లో ఆధునిక విద్యుద్దీకరణకు రూ.800 లక్షలు, వీధి దీపాల నిర్వహణకు రూ.1,500 లక్షలు, పార్కుల విద్యుద్దీకరణ, నిర్వహణకు రూ.4వేల లక్షలు కేటాయించారు.

మంచినీటి సరఫరా

నగరంలోని మంచినీటి సరఫరా పథక నిర్వహణకు రూ.3వేల లక్షలు, మంచినీటి సరఫరా పైపులైన్ విస్తరణకు రూ.750 లక్షలు, గొట్టపు బావులు వేసేందుకు, వాటి నిర్వహణకు రూ.850 లక్షలు, రిజర్వాయర్ల నిర్మాణం, నిర్వహణకు రూ.850 లక్షలు కేటాయించేందుకు ప్రతిపాదించారు. ముడసర్లోవ రిజర్వాయర్, పార్కు అభివృద్ధికి రూ.8 వేల లక్షలు ప్రతిపాదించారు. ప్రజారోగ్యానికి, ఉద్యానవనాలు, విద్యా విభాగానికి, పట్టణ సామాజికాభివృద్ధికి అంచనాల బడ్జెట్ రూపొందించారు.

అమృత్ ప్రాజెక్టు

అమృత్ పథకం కింద 2022-23 ఏడాదికి సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ.5,200 లక్షలు, 23-24 ఏడాదికి రూ.16,400 లక్షలు కేటాయించారు.

ఆర్థిక సంఘం నిధులు

14వ ఆర్థిక సంఘం నిధుల పనుల కోసం సవరించిన బడ్జెట్‌లో రూ.2,100 లక్షలు, 2023-24 ఏడాదికి రూ.550 లక్షలు ప్రతిపాదించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల పనుల కోసం సవరించిన బడ్జెట్‌లో రూ.16,700 లక్షలు, 23-24 ఏడాదికి రూ.27,600 లక్షలు ప్రతిపాదించారు.

ఎస్సీ,ఎస్టీ, స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధికి..

జీవీఎంసీ పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు 15 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 7.5 శాతం, స్త్రీ, శిశు సంక్షేమానికి 5 శాతం అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల్లో మొత్తం 27.5 శాతం తగ్గకుండా 23-24 ఏడాదికి 13,351.39 లక్షలు, సవరించిన బడ్జెట్‌లో 12,149.91 లక్షలు కేటాయించారు.

2023-24 బడ్జెట్ ఇలా..

ప్రారంభ నిల్వ	రూ.480.58 కోట్లు
ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం ఆదాయం	రూ.4,303.21 కోట్లు
అన్ని పద్దుల కింద ఖర్చులు	రూ.4,063.49 కోట్లు
ముగింపు నిల్వ	రూ.239.72 కోట్లు

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..

ఇది విశాఖ ముఖ చిత్రం మార్చే బడ్జెట్ అని వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు అభివర్ణించారు. ఇది జనరంజక బడ్జెట్ అని వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు అన్నారు. వార్డుల్లో వాస్తవ పరిస్థితిని అధికారులు తెలుసుకోలేకపోయారని, కార్పొరేటర్లతో కనీసం బడ్జెట్ కోసం చర్చించలేదని టీడీపీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. కాలువల్లో చెత్తలు తీయడం లేదు, సిబ్బంది కొరతా? అని టీడీపీ కార్పొరేటర్ గాడు చిన్నికుమారి ప్రశ్నించారు. తమ వార్డులో ఇంతవరకు రూ.30 లక్షల పనులే జరిగాయి.. వార్డులో కల్యాణ మండపం లేదు. యూజీడీ పనితీరు బాగులేదు. వీధి లైట్లు సక్రమంగా వెలగడం లేదని జనసేన ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మీ తెలిపారు. ఈ బడ్జెట్ మోసపూరితంగా ఉందని, కాగితాల్లో తప్పితే వేల కోట్ల బడ్జెట్ ఎక్కడా కనిపించడం లేదని సీపీఎం ఫ్లోర్ లీడర్ గంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల కిందటి ఆదాయ ఖర్చులనే అంకెలు మార్చేశారన్నారు.



బడ్జెట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తున్న స్థాయీ సంఘ సభ్యురాలు స్వాతి

వైఎస్సార్ ఆసరా రూ.177.21 కోట్లు

లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేత

మహారాణిపేట: వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2022-23 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా, దెందులూరు నుంచి ప్రారంభించారు. పథకంలో విశాఖ జిల్లాకు సంబంధించి 2,59,231 మంది మహిళలకు రూ.177.21 కోట్ల లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టర్ డా.ఎ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 177.21 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పథకం పది రోజులపాటు అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు. ఆసరా నిధులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా నగదు జమ కాకపోతే సచివాలయాలలో తెలియజేయాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, డీసీసీబీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, డీఆర్డీఏ పీడీ శోభారాణి, అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ మల్లికార్జున, చిత్రంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు తదితరులు

అభివృద్ధి పనుల పరిశీలన

అరిలోవ/మద్దిపాలెం: జీ-20 సదస్సు నేపథ్యంలో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ఏర్పాట్లను మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పరిశీలించారు. జీవీఎంసీ 51వ వార్డు రవాణాశాఖ కార్యాలయం సమీపంలో ఉన్న పంప్‌హౌస్‌లో జీ-20 సదస్సులో భాగంగా విదేశీ ప్రతినిధులు వీక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన స్కాడా 24/7 నీటి సరఫరా మానటరింగ్‌ను ఆయన పరిశీలించారు. స్కాడా సిస్టం పనితీరును మంత్రి సురేష్‌కు మేయర్ హరివెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు వివరించారు. అనంతరం ముడసర్లోవ రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను మంత్రి ఆదిమూలపు సురేష్ పరిశీలించారు.



ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ పనులను తెలుసుకొంటున్న మంత్రి ఆదిమూలపు

జీ 20 సదస్సు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని

మహారాణిపేట: జీ-20 సదస్సుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సమావేశం అనంతరం విలేకరలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సుమారు రూ.157 కోట్లతో శాశ్వత ప్రతిపాదికన నగర సుందరీకరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఈ సదస్సుకు వివిధ దేశాలకు చెందిన 200 మంది ప్రతినిధులు రానున్నారని, రవాణా, వసతి, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. విదేశీ ప్రతినిధులు పర్యటించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసినట్టు చెప్పారు. 46 కిలోమీటర్లు బిటి రోడ్డు పనులు, 24 కిలోమీటర్లు పెయింటింగ్ పనులు, పది కిలో మీటర్లు ఫుట్‌పాత్ నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ జీ-20 దేశాలతో పాటు యూరోపియన్ యూనియన్‌కి చెందిన దేశాలు కూడా పాల్గొంటున్నాయన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 28న పాల్గొంటారని, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ సమావేశాలను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, కలెక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాలు ఇలా..

28న ఉదయం రాడిసన్ బ్లూ హోటల్‌లో ప్రధాన సమావేశం జరుగుతుందని కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వివరించారు. 3.30 గంటల నుంచి 6.30 వరకు మూడు రకాల సమావేశాలు జరుగుతాయన్నారు. రాత్రి 7.30 నుంచి 9.30 వరకు అదే హోటల్ సమీపంలోని బీచ్‌లో డిన్నర్ ఉంటుందని, దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. 29న హోటల్ సమీపంలోని బీచ్‌లో యోగా, మెడిటేషన్, పౌష్టికాహార వినియోగంపై నిపుణులచే అవగాహన కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. అల్పాహారం అనంతరం రోజంతా మౌలిక సదుపాయాల కల్పన అనే అంశంపై ప్రధాన సమావేశం జరుగుతుందని వివరించారు. 30వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 1.30 వరకు కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ ఉంటుందని, అనంతరం క్షేత్ర స్థాయి పర్యటన ఉంటుందని వివరించారు.

సదస్సుపై నిరంతర నిఘా : సీపీ శ్రీకాంత్

అల్లిపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ-20 అంతర్జాతీయ సదస్సు నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేదిక వద్ద సిబ్బంది ధరించాల్సిన యూనిఫాం, అధికారులు, సిబ్బంది పాటించాల్సిన నియమాలు, ట్రాఫిక్, ఇతర విధుల నిర్వహణలో పలు సూచనలు చేశారు. నగరానికి వస్తున్న పలు దేశాల జీ-20 ప్రతినిధులు, ప్రముఖుల కోసం ఇప్పటికే పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. అతిథులు సందర్శించే ప్రాంతాలు, హోటల్స్ వద్ద, వారు పర్యటించే కాపులుప్పాడ ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవలోని ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాధవధారలోని వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టుల వద్ద పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. అతిథులు సందర్శించే ప్రాంతాలలో డ్రోన్లను నిషేధించామన్నారు.

ఎగిరిపోతే ఎంత బాగుంటుందో..



బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): రెక్కలు కట్టుకుని ఆకాశంలో ఎగురుతూ భూమి పై ఉన్న ప్రకృతి అందాలను చూడాలని ఎవరికి ఉండదు చెప్పండి. అయితే అది సాధ్యమా అంటే పారాగ్లైండింగ్ రూపంలో అవుననే సమాధానమే మీ ముందు ఉంటుంది. ఈ పారాగ్లైడింగ్ ద్వారా కొంచెం ధైర్యం చేస్తే ఆకాశంలో పక్షులతో పోటీపడి ఎగురుతూ భూమి పై అందాలను చూడవచ్చు. సాగరతీరం సొగసునూ వీక్షించవచ్చు. జీ–20 సదస్సు నేపథ్యంలో ఆ అదృష్టం విశాఖ వాసులకు దక్కింది. సాగరతీరంలో పారాగ్లైడింగ్‌ను అందుబాటులోకి వచ్చింది. శనివారం తీరానికి వచ్చిన సందర్శకులు పారాగ్లైడింగ్‌లో సముద్ర అందాలను చుట్టివచ్చారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏపీసీఎంఎఫ్‌సీ ఛైర్మన్ జాన్ వెస్లీ
- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా తీర్మానంపై హర్షం
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏపీసీఎంఎఫ్‌సీ ఛైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ

సాక్షి, విశాఖపట్నం: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అన్నారు. మద్దిలపాలెంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అద్దేపల్లి రవిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి సంబరాలు నిర్వహించారు. అనంతరం సీఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి సీఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని శాసనసభలో తీర్మానం పెట్టి కేంద్రానికి పంపే నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. అన్ని ఉపకులాలు కలిపి దళిత క్రైస్తవులు 40 లక్షల మంది వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారన్నారు. వారందరికీ మేలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుంటామన్నారు.

ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి మాట్లాడుతూ ఒక్క రోజులో 18 జీవోలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని నాగిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో యాత కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పిల్లి సుజాత, ముఖ్యనాయకులు జి.రవిరెడ్డి, మన్యాల శ్రీనివాసరావు, ఎం.సునీల్ కుమార్, రాజ్‌కుమార్, రోజా రాణి, మద్దాల ఛాయాదేవి, విజయ్, దాస్ మోహన్, కండిపల్లి శ్రీధర్, జగ్గపల్లి అప్పలరాజు, జార్జ్ నాని తదితరులు పాల్గొన్నారు.

ఏపీ టీచర్స్ యూనియన్ హర్షం

విశాఖ విద్య: దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే పరిగణించాలని అసెంబ్లీలో చేసిన తీర్మానం హర్షణీయమని ఏపీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. దేముడు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. సామాజిక న్యాయంకు ప్రాధాన్యత ఇచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. బోయ, వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల వెనుకబడిన ఆయా వర్గాల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి ఏపీ టీచర్స్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం

మహారాణిపేట: ఇటీవల కలెక్టరేట్ సమీపంలోని రామజోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు కలెక్టర్ మల్లికార్జున డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ – సంజీవిని నిధుల నుంచి తక్షణ సహాయం అందజేశారు. ప్రమాదంలో మృతి చెందిన సాకేటి దుర్గా ప్రసాద్, సాకేటి అంజలి కుటుంబానికి రూ.10 వేలు చొప్పున రూ.20 వేలు చెక్కును, బీహార్‌కు చెందిన సాహూ కుటుంబానికి రూ.15 వేలు చెక్కును అందజేశారు. ఘటనకు సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపామన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న కలెక్టర్ మల్లికార్జున

సమ్మర్ స్పెషల్ రైళ్లు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): వేసవి రద్దీ దృష్ట్యా బరౌని–కోయంబత్తూర్–బరౌని మధ్య సమ్మర్ స్పెషల్ రైళ్లను నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ప్రకటనలో తెలిపారు. బరౌని–కోయంబత్తూర్ (03357) వీక్లీ స్పెషల్ ప్రతీ శనివారాల్లో బరౌనిలో రాత్రి 11.45గంటలకు బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు 3 గంటలకు విశాఖ చేరుకుని, ఇక్కడ నుంచి 3.20గంటలకు బయల్దేరి ప్రతీ మంగళవారాల్లో తెల్లవారుజామున 4 గంటలకు కోయంబత్తూర్ చేరుకుంటుంది. ఈ రైలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కోయంబత్తూర్‌లో కోయంబత్తూర్–బరౌని (03358) వీక్లీ స్పెషల్ ప్రతీ మంగళవారం అర్ధరాత్రి (బుధవారం తెల్లవారుజామున) 12.50గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 11.15గంటలకు విశాఖ చేరుకుని ఇక్కడ నుంచి 11.35గంటలకు బయల్దేరి శుక్రవారం ఉదయం 6 గంటలకు బరౌని చేరుకుంటుంది. ఈ రైలు ఏప్రిల్ 5 నుంచి మే 3వ తేదీ వరకు నడుస్తుంది.

పూరి–గరీబ్‌రథ్ దారి మళ్లింపు

సౌత్ వెస్టర్న్ రైల్వే పరిధి దొడబల్లపూర్ వద్ద ఆర్‌సీసీ బాక్స్ ఎక్స్‌టెన్షన్ నిమిత్తం, లైన్ బ్లాక్, పవర్ బ్లాక్ తీసుకుంటున్నందున పూరిలో 31వ తేదీ మధ్యాహ్నం 3.15గంటలకు బయల్దేరే పూరి –యశ్వంత్‌పూర్ (22883) గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌ను దారి మళ్లిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు. మార్చి 31వ తేదీన బయల్దేరుతున్న ఈ రైలు డోన్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక మీదుగా కాకుండా వయా నంద్యాల, యర్రగుంట్ల, రేణిగుంట, జోలర్‌పేట, హెబ్బల్, బాన్స్‌వాడి, యశ్వంత్‌పూర్ మీదుగా నడుస్తుంది. ఎర్నాకుళం–పాట్నా–ఎర్నాకుళం మధ్య నడుస్తున్న బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత ప్రాతిపదికన ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జతచేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. ఎర్నాకుళంలో సోమవారం నుంచి, పాట్నాలో ఈ నెల 30 నుంచి ఈ అదనపు కోచ్‌లను జతచేస్తున్నారు.

సీసీఎల్ విజేత తెలుగు వారియర్స్

ఫైనల్‌లో భోజ్‌పురి దబాంగ్ జట్టుపై అద్భుత విజయం



తెలుగు వారియర్స్ విజయ దరహాసం. చిత్రంలో టీం మెంటర్ వెంకటేష్, నటుడు శ్రీకాంత్

విశాఖ స్పోర్ట్స్: సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్) విజేతగా తెలుగు వారియర్స్ నిలిచింది. విశాఖలోని వైఎస్సార్ స్టేడియంలో శనివారం రాత్రి భోజ్‌పురి దబాంగ్ జట్టుతో జరిగిన ఫైనల్‌లో పోటీలో తెలుగు వారియర్స్ జట్టు అదరగొట్టింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన దబాంగ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌ను పది ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. ఆదిత్య 26, అస్గర్ 11 పరుగులు చేశారు. వారియర్ నందకిషోర్ రెండు వికెట్లు తీశాడు. ప్రతిగా బ్యాటింగ్ చేసిన తెలుగు వారియర్స్ 4 వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 32 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓపెనర్ అఖిల్ 67 పరుగులతో రాణించాడు. తరువాత రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన దబాంగ్ ఆరు వికెట్లకు 89 పరుగులు చేసింది. 58 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలో దిగిన తెలుగు వారియర్స్ 6.1 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టపోయి విజయలక్ష్యాన్ని సాధించింది. అశ్విన్ 31 పరుగులు చేశాడు. స్పాన్సర్ల ద్వారా పాస్‌లతో అభిమానులు పెద్ద ఎత్తున వచ్చారు. ఫైనల్స్‌లో తెలుగు వారియర్స్ ఆడుతుండడంతో తమ అభిమాన తారల ఆటను వీక్షించేందుకు తరలివచ్చారు. జట్టు మెంటర్ వెంకటేష్ అభిమానులను ఉత్సాహపరిచాడు. రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ బాక్స్‌లో కూర్చొని మ్యాచ్‌ను వీక్షించారు. వారియర్స్ జట్టుతో కలిసి తొలి ఇన్నింగ్స్ ముగియగానే అభివాదం చేసి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు.



హాఫ్ సెంచరీతో చెలరేగిన అఖిల్



ట్రోఫీతో విజేత జట్టు

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

DISTANCE EDUCATION

- Open 10th, ఇంటర్, డిగ్రీ, PG కోర్సులు ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా 100% పాస్ గ్యారంటీ సన్‌రైజ్ యూనివర్సిటీ ద్వారా వన్ సిట్టింగ్ కోర్సులు కలవు. సిద్ధార్థ్ అకాడమీ, NAD. ఫోన్ : 97010 39939 [V-776907]

HOME TUITIONS

- Thirumala Home Tuitions, Home Tuitions for 6th to 10th, Inter, I.I.T, JEE and EAMCET, Wanted Home Tutors for all. Ph : 89852 05440 [V- 778127]
- S.S.Home Tuitions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3987]

MUSIC CLASSES

- విజయలక్ష్మి సంగీత నిలయం : కీబోర్డ్ and Other Instruments నేర్పబడును. Vocal practice నేర్పబడును. మ్యూజిక్ టీచర్ : కోకిల ప్రసాద్ గారు. ఫోన్ : 96183 25034 [V- 776909]

Real Estate

FLAT FOR SALE

- Luxury Flat For Sale 3 BHK at Kommadi 1345 Sft E/F, 1290 W/F Near Madhurawada. Cont : 98487 98168, 95333 97115 [V-1791]
- Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]
- Two 2 BHK Flats 1418/1136 Sft for sale at Kommadi Jn. Visakhapatnam. Contact : 96429 29100 [V- 4136]
- East Facing 1500 Sft. Flat available for sale in Agnampudi. Contact : 91779 01904 [V- 4206]
- 3 BHK (North Facing) Flat for sale. 2250 Sft. (Entire floor 1 flat) @ Madhurawada, beside MAX Showroom. Ph : 90597 29198, 96663 69198 [V- 6102]
- 3 BHK South Facing 1435 Sft. Flat for sale in First Floor 3 yrs. old. Lift, Car Parking & Generator at Seethammadhara. Cont : 98855 60110 [V- 6103]
- 2BHK, E/ Facing 1010 Sft. Varshini Towers B Block 201, Car Parking, Vepagunta. No Brokers, Interested buyers. Ph : 98856 83652, 99200 11869 [V- 10342]
- Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10267]

2 & 3 BHK FLATS FOR SALE
In the HEART of the City PEDDA WALTAIR VISAKHAPATNAM
GROUND AND FIRST FLOOR FLATS AVAILABLE ONLY
- 10,000 Sft Club House
- Terrace Swimming Pool
- Gym
- Walking Track
- Party Hall with Indoor Dining
- Round the Clock Security with CCTV
- Children's Play Area
- Landscaping Gardens
- Guest Rooms
- Parking in Cellar & Sub-Cellar

LOANS AVAILABLE
"OCCUPANCY CERTIFICATE" RECEIVED FROM GVMC
73825 16799 76749 09606
E-Mail: customers.gayathriestates@gmail.com
Website : www.gayathriestates.com

FLAT FOR SALE
విజయనగరం కలెక్టరు ఆఫీసు దగ్గరలో పావనీనగర్ ఉడా లేఅవుట్‌లో 1200 చ॥అ॥ డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును.
Ph:70935 96398

- అక్కయ్యపాలెంలో 2 BHK ఫ్లాట్ రూ.45 లక్షలకే అమ్మకం. E/F, గ్రౌండ్ ఫ్లోర్, 2 వీలర్ పార్కింగ్, 80 ఫీట్ రోడ్, మహారాణి పార్లర్ దగ్గరలో. ఫోన్ : 88941 99419 [V- 11534]
- Ready to Occupy, 2 BHK 5th Floor, 1150 Sft, North facing with fully Furnished Deluxe Flat with Car parking, 6 yrs. Old, Akkayyapalem, 80 Ft Rd. Ramachandra Nagar. Ph : 93919 56902, 87909 63867 [V- 10353]
- 3 BHK 1400 Sft Flat with 24 Hrs wtr, CP, CC Camaras, 4th Flr, with Xlent, View. Marble Flr, Cup Boards Fans, RO WTR @ 1 CR. Ph : 92906 63125, 92473 62689 [V-5666]
- 3 BHK E/F 1750 Sft. 5th Floor Kommadhi Gayatri College, 1 BHK 600 Sft N/F Tagarapuvalasa, Nr. NH-5, 5th Floor. Ph : 98481 99093, 98491 57288 [V- 5654]
- Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781469]
- HYDERABAD, KUKATPALLY Behind Metro Shopping Mall, Main Road. Maitri Nagar, GHMC Approved. 3BHK Flats. Ready to occupy. Limited Flats with all amenities Ph : 9347566287 [HA-1069]

FLAT FOR SALE
10yr old 3 BHK Flat with Wood work, 3AC & Furniture For sale. NSN Towers, Allipuram
9849032028 7780247072

FLAT FOR SALE
- Gated Community Premium Deluxe Flats
- Ready to Occupy
- Quality Constructions Approvel by GVMC & VUDA
- 2 BHK 1250 SFT & 3 BHK 1512 SFT E/F 100% Vastu

BOTTAVANIPALEM, MADHURAWADA
70134 09070, 93229 95678

FLATS FOR SALE
1350 sft EAST & WEST facing @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA
contact: 95502 55999

FLAT FOR SALE
4 BHK 2000 Sft. Duplex Flat and 1000 Sft 2 BHK Flats at Marripalem, FCI Nagar Colony, Near R&B Jn. 3 BHK 1500 Sft East facing Adjacent to MK Senate at P.M.Palem and 2 BHK 900 sft West facing Revallapalem, Bakkannapalem Road. Cont : RAVISASTRY
99896 35405

ICONICA GRANDE LUXURY GATED COMMUNITY
in 17 Acres only 138 VILLAS
(VILLA no V-54) North Entrance 3465 sft
Visit our site in Google/Youtube ICONICA GRANDE@ MADHURAWADA
9856621234, 99084 83664

FOR SALE

- కొత్తకళ్యాణ మండపం 4 అంతస్తులు అమ్మబడును. నర్సింగ్ హోమ్, హాస్పిటల్స్, కాలేజీలు, స్కూల్స్‌కు ఉపయోగపడును. తగరపువలస గణేష్ థియేటర్ దగ్గర 190 గజాలు ఒక్క ఫ్లోర్ 1710Sft, 4 ఫ్లోర్లు. ఫోన్ : 98481 04256 [V-1785]

HOUSE FOR SALE

- House in 10.75 Cents in North - East corner in Commercial Area, Location : Narsipatnam, Venkunaidupeta - 1st Lane, 1st House. Ph : 93929 39255, 91214 51971 [V- 775214]
- 267, 534 Sq.yds at Madhurawada. 200, 233 Sq.yds House in P.M. Palem. Ph : 63023 08729 [V-10371]
- పాతగాజువాక శ్రీనివాస నగర్‌లో 125 చ॥గ॥ ల G+2 (2 BHK) బిల్డింగ్ ఫర్ సేల్, ఇండిపెండెంట్ హౌస్. ఫోన్ : 83328 03952 [V- 2250]
- Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780426]
- ఇండిపెండెంట్ హౌస్ G+1: 3BHK, కొత్తగా నిర్మించినది, కార్ పార్కింగ్ కలదు, MVP కాలనీ, సెక్టార్ 6 వద్ద, ప్లాట్ విస్తీర్ణం 108 చ.గ.లు (27x36) నార్త్ ఫేసింగ్.జెన్యూన్ బయ్యర్స్ మాత్రమే సంప్ర: Ph: 8985281279. [WB-59947]

LAND FOR SALE
అన్నవరం రైల్వేస్టేషన్ నుండి 13 Kms. దూరంలో జీచ్‌రోడ్ నందు సర్వే నెం. 203-3 భాగ్యశ్రీ మరియు సాయిరాం రొయ్యల హేచరీస్‌ని ఆనుకొని ఉన్న 2.67 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు.
73822 47459

COMMERCIAL SPACE FOR RENT
5 Floors for Rent / Lease Besides ENDADA Petrol Bunk / SOMA BAR. Suitable for Hotels, Offices etc... Close to NH16.
7893346513

- వేపగుంట దగ్గర లక్ష్మీపురంలో 3 ఫ్లోర్స్ ఇండివిడ్యువల్ హౌస్ (సెల్లార్ + 2 ఫ్లోర్స్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98856 24423, 77026 39416, 81423 32603 [V- 776903]
- పెందుర్తి జత్తాడలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ సెల్లారు + హౌస్ (2 BHK) N/F, S/F, 30' రోడ్ హైవేకి 200 మీటర్లు దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 కి.మీ దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V-10280]
- 3 BHK VUDA Deluxe House for Sale. 3000 Sft. With Car Parkings. Viratnagar Beside Teachers Layout Sujathanagar. Ph : 98482 15235, 0891-2558326 [V- 2245]

LAND FOR SALE

- మాకవరపాలెంలో జెడ్.పి.హైస్కూల్ ఎదురుగా టీచర్స్ కాలనీలో 5.25 సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. Cont : సిహెచ్. శాలిని : 80197 08939, 88970 52431 [V- 791151]
- For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]

PLOT FOR SALE

- 220, 300, 400 గజాల వుడా అప్రూవ్డ్ స్థలము భోగాపురం హైవే సమీపంలో అత్యాధునిక డెవలప్‌మెంట్స్‌తో అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 93941 43777 [V-1785]
- భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి దగ్గరలో 20 ఎకరాల కొబ్బరి తోటలో Open ప్లాట్స్ కలవు. బీచ్‌కు సమీపంలో. సంప్రదించండి : 88864 64566, 79818 07460 [V-11507]
- వుడా & పంచాయతీ ప్లాట్స్ దేశపాత్రునిపాలెం ఇరువాడ లంకెలపాలెం 2500 నుండి 6000 మధ్యలో మరియు 50,000 నుండి అగ్రికల్చర్ ల్యాండ్ లభించును. ఫోన్ : 91542 33332 [V- 791065]
- లంకెల పాలెం R.K. శివానగర్ లో 200 గ॥, ఉడా 60 అ॥ రోడ్డు, గ॥ 14,000/- ప్లాటు & 215 గ॥, పంచాయితీ 60 అ॥ రోడ్డు ప్లాటు గ॥ 8,000/- & కమర్షియల్ సైటు 455 చ॥గ॥ హైస్కూల్ ప్రక్కన లంకెలపాలెం. అమ్మకం కలవు. సంప్ర : 98036 28627 [V- 2249]
- 712 Sq.yds inside Layout DTCP On NH-16 in Bhogapuram, Near Nathavalasa Toll (Near Bhogapuram International Airport. Owner : 86185 45423, 95350 16500 [V- 775213]
- భూమిపై పెట్టుబడి భవిష్యత్తుకు రాబడి కె.కోటపాడులో ఫామ్ ల్యాండ్ ఒక గజం రేటు Rs. 4,500/- DTCP Approvalతో వెంటనే Spot రిజిస్ట్రేషన్. ఫోన్ : 95420 63328, 70133 86145 [V- 10325]

VUDA PLOTS FOR SALE
PERAM'S WHITE FIELD & ELITE at TAGARAPUVALASA, POLIPALLI & BHOGAPURAM
Rs. 21,999/- per Sq.Yd.
9030339797

RESTAURANT FOR SALE
65 Seater well running MULTICUISINE restaurant surronded by colleges and film theatre near ramatalkies theatre
Cont : 90634 35403

- పెందుర్తికి 12 కి.మీ॥ దూరంలో (మర్రిపాలెం) వెంటనే ఇల్లు కట్టుకొనే వీలుగా ల్యాండ్ కన్వర్షన్, 30 అ॥ రోడ్డుతో చ॥గ॥ కేవలం 6500/- మాత్రమే. Ph : 73964 46819. [V- 2438]
- Vuda Plot for sale. 200 Sq.yds, Legend Peak (West facing), Ramavaram Village, Beside Highway 6 Line Road, Anandapuram, Visakhapatnam. Ph : 97013 33899 [V- 1762]

R/E WANTED

- ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40,000 చ॥అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం పరిసరాలలో లీజు పద్దతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తిగలవారు సం॥ 91210 01779. [V-10357]

TO - LET

- Semi-Furnisehd 3 BHK Flat 1915 Sft with Car parking Available in Rajpushpak Palace Apartment, N / E Layout, Seethammadhara. Ph : 98492 13032 [V- 4196]
- 3 BHK Fully Furnished, A/C, Fridge, Furniture uninterrupted sea View Flat Opp Palm Beach Hotel. Mobile Whatsapp : 98449 07722 [V- 10370]
- House For Rent : 2 BHK, 1 BHK Fully Furnished with AC's at NAD Junction Families / Companies / Single. Cont : 96868 09305, 99666 66659 [V-7377]

Services

BUSINESS OFFER

- స్త్రీ/పు తగిన పెట్టుబడితో మీ ఆఫీస్/ ఇంటి వద్దే కుటీర పరిశ్రమ/ ఈ కామర్స్ నిర్వహిస్తూ ప్రతినెల ఫిక్స్‌డ్/అన్‌లిమిటెడ్ సంపాదన పొందండి. Ph: 8125560879/ 7013544075 [H-793000]

BUSINESS SERVICES

- Interiors & Furnishing Business for sale on Goodwill. Contact : 96429 29100 [V- 4137]

CATERING SERVICES

- కనకమహాలక్ష్మి కేటరింగ్: వివాహాది శుభకార్యములకు, ఇతర పంక్షన్లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 93463 04680, 92471 29764 [V- 5655]

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

- ఎక్కువధర మెషినుతోవచ్చే TDS, ఆల్కలైన్, AO, - ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువధర ప్రొడక్టుతో ప్రతిఇంటికీ ఇచ్చేందుకు డీలర్స్ కావాలి. ✆ 77993 57879 [O-759018]

GOLD LOANS

- SK Gold Takeover లోన్స్ : 5 లక్షలు ఆపైన తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని బ్యాంకు / గోల్డ్ ఫైనాన్స్ / కోపరేటివ్ బ్యాంక్ నుంచి విడిపించి ఇంకొక బ్యాంక్ లో 72 పైసలు వడ్డీకి గ్రాముకి రూ. 4300 ఇప్పిస్తూ వడ్డీ కూడా సంవత్సరం వరకు కట్టకుండా లోను ఏర్పాటు చేయబడును. వ్యవసాయం ఉన్నట్లు ఆధారాలు అవసరం లేదు. @ 77021 54154 [V- 10268]
- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4197]

MARRIAGE SERVICE

- హిందువులలో అన్ని కులములవారికి మొదట మరియు ద్వితీయ వివాహములు చూడబడును. స్వయంగా మేమే వచ్చి వధువు లేదా వరుడు యొక్క వివరములు తీసుకుంటాము. (షరతులు వర్తిస్తాయి). ఫోన్ : 89776 36485 [V- 10363]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1776]

T.V. REPAIR

- SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-776910]

Wanted

- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795256]
- విజయవాడలో ప్రముఖ హోటల్ ఆఫీస్ వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం 94942 25282, 72070 72559 [B-970]
- Wanted Telugu, Hindi, Maths and Social Techers to Teach classes from 1st to 5th (E.M). salary : Above 10,000/- or Negotiable. Walk-in-interview Today & From 9 AM to 4PM in all working days. Contact : Sri Gayatri Vidyanilayam, Behind RTC Depot, Maddilapalem. Ph : 92466 12798, 92467 42789 [V- 36462]
- స్కూలు నందు పనిచేయుటకు ఆఫీసు అసిస్టెంట్లు మరియు కేబుల్ బిల్ల్ కలెక్టర్ చేయుటకు 10th / ఇంటర్ చదివి ఆసక్తి కలిగిన యువతీ యువకులు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఇంటర్వ్యూలు ఈరోజు మరియు ఉ॥ 9 గంటల నుండి 4 గంటల వరకు (సోమవారం నుండి శనివారం) జరుగును. చిరునామా : శ్రీ గాయత్రీ విద్యానిలయం, మద్దిలపాలెం. ఫోన్ : 92466 12798, 92467 42789 [V- 36463]
- రిసెప్షనిస్ట్ & కంప్యూటర్ ఆపరేటర్ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు. M.S.Office వచ్చినవారు ఏదైనా డిగ్రీ కలిగియున్న (Female) కావలెను. జీతం : 12,000/- to 18,000/-. ఫోన్ : 88978 57239, 96189 84239 [V- 775182]
- Wanted Receptionist & Computer Operators (Female) for Pharma Company. Qlf : Any Degree. Sal : 12,000/- to 18,000/-. Ph : 88978 57239, 96189 84239 [V- 775181]
- Wanted Staff OYSTER Int. School - All Jobs & Commission basis PRO's apply at jobsatoyster@gmail.com. Ct : 94941 98222 [V- 461]
- Wanted Marketing Executives & Supervisor. Salary : 15k - 20k + Incentives, Receptionist (F), Salary : 6k - 10k working from Madhurawada. Ph : 94925 78789, 99495 68799 [V- 36464]
- Civil Draughts man. Experience in Autocad Civil / Diploma Civil / B.Tech Civil / B.Arch. Contact : 98481 59212 [V- 03]
- Wanted Sales person for Printers and Copiers. Qlf : Any Degree / diploma Salary : 10,000/- + Petrol allowances + incentives. Ph : 97030 33572 [V- 10369]
- విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్‌బాయ్స్ (M) / రిసెప్షనిస్ట్ కావలెను. (M) ఫోన్ : 92462 34599 [V- 2248]
- Looking for a Career which Assures Good Job Satisfaction and Financial freedom. M/F, Age : 35 Yrs. & Above. Feel Free.. Call : 93953 97277 [V- 2630]
- Wanted DTP / NET Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16. Ph : 98482 81659, 90009 20204 [V- 1793]
- OPDSS సెక్యూరిటీ సంస్థయందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు PF+ESI సౌకర్యం కలదు. ఫోన్ : 90595 98586, 79811 56210 [V- 1794]
- KGH ఆసుపత్రిలోని డైట్ క్యాంటీన్‌లో వంట చేయుటకు వంట మాస్టర్, అసిస్టెంట్ మాస్టర్, కటింగ్ మాస్టర్ మరియు భోజనం సరఫరా చేయుటకు కుర్రాళ్ళు కావలెను. సంప్ర : 83747 08764 [V- 775180]
- రిసెప్షనిస్ట్ అర్జెంటుగా కావలెను. ఫుల్‌టైం / పార్ట్ టైం. శాలరీ నెగోషియబుల్. మద్దిలపాలెం & HB కాలనీ పరిసర ప్రాంతాల వారు కావలెను. ఫోన్ : 83175 04311 [V-459]
- Wanted : Female DMO's (BHMS/ BAMS/Pharma-D), OT Tech, Pharmacist, Address : Dr. Radhika Hospital, Gopalapatnam, Vizag. Ph : 89192 51313 [V-1782]
- అనకాపల్లి మరియు విశాఖపట్నంలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీకి జీతం : 10,000/-. + PF, ESI. వయస్సు : 22-45 సం.లు, Qlf : 10th Pass/Fail. ఫోన్ : 77804 78285, 93929 96888 [V- 1786]
- ఋషికొండలో పనిచేయుటకు లేడీ సెక్యూరిటీ సూపర్‌వైజర్ (ఇంటర్ or డిగ్రీ, 8hrs జనరల్ షిఫ్ట్, 16000/-rs), గార్డులు కావలెను. (8hrs, 15000/-rs). Ph : 88858 68111, 97051 56111 [V- 1790]
- పోర్ట్, గాజువాకలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. యూనిఫామ్ ఉండదు. జీతం : 15వేలు వరకు. ఫోన్ : 97057 67888, 88858 68111 [V-1787]
- Training & 100% Job Assistanc on any Software Developer. Open New Batches 3 Months Training Period. Qlf : Any Graduation. Ph : 63099 99191 [V- 2666]
- తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సంస్థకు చీఫ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ అనుభవం కలవారికి అత్యధిక ప్రాధాన్యత. సంప్ర॥ 77029 99763. [V-2625]
- URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]
- శ్రీ పాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు)లో ప॥గో॥ పాలకొల్లుటౌన్ లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు కావలెను. (ఫ్యామిలీ అయినా వసతి కలదు) జీతం+వసతి+భోజనం+ టిఫిన్+టీ ఫ్రీ. ఫోన్ 9848821376 [H-796746]
- హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పనికు రెసి॥ లేడీస్ టీచర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]
- Wanted Supervisor to a Lodge with Computer Knowledge at Visakapatnam. 9440156849 [G-6602]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.